బెల్లంపల్లి: బజార్ ఏరియాలో నిర్వహించిన హోలీ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

నస్పూర్: మంచిర్యాలలో హోలీ ఆడుతున్న ఎస్ఆర్ఆర్ కళాశాల విద్యార్థులు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్: కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హోలీ వేడుకలు

మంచిర్యాల అర్బన్: నృత్యం చేస్తున్న యువత, చిన్నారులు

కోటపల్లి: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ..

కెరమెరి: ఝరిలో కామదహనం వద్ద పూజలు చేస్తున్న ఆదివాసీలు

కెరమెరి: డోలు వాయిద్యాలపై నృత్యాలు చేస్తున్న ఆదివాసీలు

హాజీపూర్: రంగులు చల్లుకుంటున్న చిన్నారులు

రంగుల సంబురం

మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో శుక్రవారం హోలీ పండుగ వేడుకలు సంబురంగా జరుపుకొన్నారు. చిన్నాపెద్దా తేడా లేకుండా చిన్నారులు, యువతీ, యువకు లందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. డీజే చప్పుళ్లతో నృత్యం చేస్తూ కేరింతలు కొడుతూ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం సమీప చెరువులు, ప్రాజెక్టు లు, బావుల వద్ద స్నానాలు చేశారు. ఆదివాసీలు సంప్రదాయ బద్ధంగా కామ దహనం చేసిన ప్రాంతంలో ఉదయం ప్రత్యేక పూజలు చేసి.. అన్ని ఆహార ధాన్యాలతో వండిన గుడాలతో దేవుడికి నైవేద్యం సమర్పించి, సహపంక్తి భోజనం చేశారు. అనంతరం డోలు వాయిద్యాలతో నృత్యం చేస్తూ.. రంగులు చల్లుకొని వేడుకలు జరుపుకొన్నారు. కాగా, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

- జిల్లా వ్యాప్తంగా హోలీ పండుగ
- చిన్నాపెద్దా తేడా లేకుండా వేడుకలకు హాజరు
- రంగులు చల్లుకుంటూ సందడి
- శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, ప్రజాప్రతినిధులు

నస్పూర్: మంచిర్యాలలో హోలీ సంబురాల్లో పాల్గొన్న వాగ్దేవి కళాశాల విద్యార్థినులు

సీసీసీ నస్పూర్: నస్పూర్ గోదావరి కాలనీలో హోలీ వేడుకల్లో సింగరేణి కార్మిక కుటుంబాలు

నస్పూర్: మంచిర్యాలలో రంగులు పూసుకుంటున్న వాగ్దేవి కళాశాల విద్యార్థినులు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌కాలనీలో హోలీ సంబరాల్లో టీబీజీకేఎస్ నాయకులు

మంచిర్యాల అర్బన్: హోలీ వేడుకల్లో మహిళలు

రెబ్బెన: హోలీ సంబరాలు జరుపుకొంటున్న చిన్నారులు

చెన్నూర్ రూరల్ : రంగులు పూసుకుంటున్న మహిళలు

బెజ్జూర్: మండల కేంద్రంలో యువకులు

బెల్లంపల్లి: రంగులు పూసుకుంటున్న చిన్నారులు

కన్నెపల్లి: వేడుకల్లో భీమిని ఎస్ఐ, చిన్నారులు

దండేపల్లి: మండల కేంద్రలో హోలీ వేడుకలు

చెన్నూర్ టౌన్: రంగులు పూసుకుంటున్న చిన్నారులు

దహెగాం: పోలీస్ స్టేషన్‌లో హోలీ వేడుకలు

రామకృష్ణాపూర్: రంగులు పూసుకొని హోలీ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ జీ రాజు

మందమర్రి: హోలీ వేడుకల్లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

కాసిపేట: సోమగూడెంలో హోలీ సంబురాలు

కబ్జాకోరల్లో గున్నికుంట చెరువు

బెల్లంపల్లి, మార్చి 14: చాకెపల్లి శివారులో దాదాపు పదెకరాల్లో గున్నికుంట చెరువు ఉన్నది. చుట్టూబోర్లు ఉండడంతో రైతులు వ్యవసాయ పనులకు ఈ చెరువును వినియోగించడం లేదు. వానాకాలంలో మాత్రమే చెరువులో నీరు ఉంటుండగా, వేసవిలో నిల్వ ఉండడం లేదు. ఇదే అదనుగా భావించిన మాజీ ఎంపీపీ, ఇతర సీనియర్ నాయకులు చెరువు కబ్జాకు తెరలేపారు. నాలుగు రోజుల నుంచి తూము, మత్తడిని ధ్వంసం చేసి, చెరువు స్థలాన్ని ఎక్స్‌కవేటర్‌తో చదును చేయించారు. ఈ విషయం తెలుసుకున్న మత్స్యకారులు ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించారు. ఏఈఈ సంగీత, వర్క్ ఇన్‌స్పెక్టర్ శంకర్ అక్కడికి చేరుకుని కబ్జా స్థలాన్ని, చెరువును పరిశీలించారు. విచారణ జరిపి, కబ్జాదారులపై చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

కబ్జాకు గురైన గున్నికుంట చెరువు

ఈ విషయంపై తాళ్లగురిజాల పోలీస్‌స్టేషన్‌లో మత్స్యకారులు ఫిర్యాదు చేశారు. చెరువు స్థలం కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు.

రాయమల్లు నేత్రాలు సజీవం

- కుటుంబ సభ్యులను అభినందించిన స్థానికులు

రాయమల్లు(ఫైల్)

మందమర్రి, మార్చి 14: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో జోన్ కాలనీకి చెందిన జీడుల రాయమల్లు నలుగురికి సాయం చేయాలనే మానవతావాది. మరణానంతరం తన నేత్రాలను దానం చేయాలని కొడుకు దామోదర్‌కు తరచూ చెబుతుండేవాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఆయన మృతి చెందగా, అతడి నేత్రాలను కుమారుడు దామోదర్, కుటుంబ సభ్యులు దానం చేసి ఇద్దరు అంధులకు కంటిచూపును కల్పించారు. హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ దవాఖాన వైద్యుడు కిశోర్, వరంగల్ ఎంజీఎం దవాఖాన వైద్యుడు డాక్టర్ ప్రదీప్ రాయమల్లు నేత్రాలను సేకరించారు. నేత్ర దానానికి సహకరించిన కుటుంబ సభ్యులను సోపతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు భీంపుత్ర శ్రీనివాస్, బ్లడ్ డోనర్స్ అధ్యక్షుడు రహీం, అవయవ, శరీర దాతల సంఘం సభ్యులు బాబ్జీ, సంజీవ్, సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, దూలం శ్రీనివాస్ అభినందించారు. ఇక్కడ ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, భూపతిరెడ్డి, శంకర్, శ్రీనివాసచారి తదితరులు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

హాజీపూర్, మార్చి 14: జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర, బాలికల గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి ఎంజేపి బ్యాక్‌లాగ్ సెట్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ సేరు శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా లేదా సమీప మీ సేవా కేంద్రాల ద్వారా ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. మరింత సమాచారం కోసం వెబ్‌సైట్‌లో (https://mjptbcwreis.telangana.gov.in) లేదా నంబర్‌ను (040-23328266) సంప్రదించాలని సూచించారు.

హోలీ వేడుకల్లో విషాదం

- ప్రాణహిత నదిలో స్నానానికి వెళ్లి యువకుడు మృతి
- ఒక్కొగానొక్క కొడుకు మృతిచెందడంతో బోరున విలపించిన తల్లి

రాజ్‌కుమార్ (ఫైల్)

వేమనపల్లి, మార్చి 14: హోలీ వేడుకల్లో విషాదం నెలకొన్నది. స్నేహితులతో కలిసి ప్రాణహిత నదిలో స్నానానికి వెళ్లిన గల్లంతై మృతిచెందిన ఘటన మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. స్థానికుల వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి కంపెల బాపు-లక్ష్మీ దంపతులకు ఏకైక కుమారుడు రాజ్‌కుమార్ (19) ఉన్నాడు. రాజ్‌కుమార్ చిన్నతనంలోనే బాపు మృతిచెందాడు. అప్పటి నుంచి లక్ష్మి కూలీ పనులు చేసుకుంటూ రాజ్‌కుమార్ (చెన్నూరులోని ఓ కళాశాలలో డిగ్రీ సెకండియర్) ను చదివిస్తున్నది. శుక్రవారం రాజ్‌కుమార్ తన స్నేహితులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నాడు. అనంతరం ఉదయం 11గంటలకు వేమనపల్లి సమీపంలో ఉన్న ప్రాణహిత నదికి కంపెల నవీన్, గుమ్మెల సాయికృష్ణ, బక్కి రాకేశ్, చింతల అభిరామ్‌తో కలిసి స్నానం చేయడానికి వెళ్లాడు. వేమనపల్లి పుష్కరఘాట్ వద్ద స్నానం చేశారు. ముగ్గురు స్నేహితులు బహిర్భూమికి వెళ్లగా, రాజ్‌కుమార్ మరో స్నేహితుడితో కలిసి స్నానం చేసేందుకు నీటిలోకి తీగాడు. ప్రమాదవశాత్తూ కాలు జారడంతో నీటిలో మునిగిపోయాడు. తోటి స్నేహితులు వెంటనే కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించారు. నీల్వాయి ఎస్ఐ శ్యామ్‌పటేల్ ఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టగా, రాజ్‌కుమార్ మృతదేహం లభించింది. లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా, ఒక్కగానొక్క కొడుకు పండుగ పూట మృతి చెందడంతో ఆ తల్లి లక్ష్మి కన్నీరు మున్నీరుగా విలపించింది.

సింగరేణి ఉద్యోగి ఆత్మహత్య

మంచిర్యాల అర్బన్, మార్చి 14: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గర్మిల్ల ఏరియాకు చెందిన సింగరేణి ఉద్యోగి వీర్ల శ్రీధర్(43) ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక ఏఎస్ఐ దివాకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీధర్ సింగరేణి ఉద్యోగం చేసేవాడు. కొంతకాలంగా మద్యానికి బానిసై, తరుచుగా భార్యతో గొడవపడేవాడు. మద్యం మానేయాలని భార్య శ్రీకరి మందలించడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఎప్పట్లాగే మద్యం తాగి గదిలోకి వెళ్లి తులుపులు పెట్టుకున్నాడు. కొంత సమయం తర్వాత భార్య శ్రీకరి ఎంత పిలిచినా స్పందించకపోవడంతో వెంటనే స్థానికుల సాయంతో తలుపులు పగల గొట్టి చూడగా అప్పటికే ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శ్రీధర్ భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

కరెంట్ షాక్‌తో ఒకరి మృతి

రెబ్బెన, మార్చి 14: నారాయణపూర్ గ్రామానికి చెందిన పొల్క రమేశ్ (45) ప్రమాదవశాత్తూ కరెంట్ షాక్‌తో మృతిచెందాడు. రెబ్బెన సీఐ బుద్దె స్వామి, ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. పొల్క రమేశ్ కూలీ పనులు చేస్తుండేవాడు. ఈ నెల 13న రాత్రి 9.30గంటలకు బయటకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతడి కోసం గాలించారు. గొలెం పెంటయ్య పొలంలో ఎవరో పడి ఉన్నారని సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి చుడగా, అక్కడ రమేశ్ మృతి చెంది ఉన్నాడు. అటవీ జంతువులను వేటాటడం కోసం కరెంట్ తీగను అమర్చే క్రమంలో ప్రమాదవశత్తు విద్యుత్‌షాక్‌తో మృతి చెందినట్లు తెలిపారు. రమేశ్ కుమారుడు సాయికృష్ణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

కార్మికుల కష్టాలు పట్టవా?



మాట్లాడుతున్న సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్

ఆసిఫాబాద్ టౌన్, మార్చి14: గిరిజన ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న కార్యకర్తల సమస్యలు ఈ ప్రభుత్వానికి పట్టవా అని సీపీఎం జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ ప్రశ్నించారు. కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో మూడు రోజులు చేపట్టిన సమ్మెను శుక్రవారం ఆయన సందర్శించి, కార్మికులకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులకు సీపీఎం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఏడు నెలల నుంచి వేతనాలు రాకుంటే.. కార్మికులు, వారి కుటుంబాలు ఎలా బతకాలన్నారు. హోలీ పండుగ రోజు కూడా కార్మికులు సమ్మెలో ఉన్నారంటే వారి కష్టాలు ఆలోచించాలని జిల్లా అధికారులు, ప్రభుత్వాన్ని కోరారు. ఇక్కడ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, తదితరులు ఉన్నారు.

ఇన్‌చార్జి గ్రంథాలయ అధికారిగా రామారావు

రామారావును సన్మానిస్తున్న రిటైర్డ్ గ్రంథాలయ అధికారి, సిబ్బంది

బెల్లంపల్లి, మార్చి 14: తాండూర్ మండల ఇన్‌చార్జి గ్రంథాలయ అధికారిగా భీమిని గ్రంథాలయ అధికారి సంఘర్ష్ రామారావు నియామకమయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. శుక్రవారం ఆయన గ్రంథాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల తాండూర్ మండల గ్రంథాలయ అధికారి గజ్జల రమేశ్ ఉద్యోగ విరమణ పొందారు. ఈ క్రమంలో రామారావుగా బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ రిటైర్డ్ గ్రంథాలయ అధికారి గజెల్ల రమేశ్, స్వీపర్ స్వామి, పాఠకులు ఉన్నారు.